**సాంకేతిక నిపుణుడంటే దోపిడీ చెయ్యడంలో నిపుణుడని అనుకోవచ్చా?**


హుషారుగా కబుర్లు చెబుతున్నాడు రంగారావు. వాడి ముచ్చట్లు వింటుంటే వాక్కూడా ఆవేశం కలుగుతుంది.

"ఏమీ లేదురా! అంతా టాక్ట్. మన దగ్గరికి పేషంట్ ఒకసారి వచ్చాడంటే మళ్ళా యింకో డాక్టరు దగ్గరికి పోకుండా చేయగలగాలి. అదీ ప్రాక్టీసంటే" అన్నాడు రంగారావు సిగరెట్టు ముట్టించి.

నేనూ రంగారావూ, చిన్నప్పట్నుంచి దోస్తులం. నాకంటే వాడు రెండు క్లాసులు పెద్ద. వాడు స్కూలు చదువు కాగానే మెడికల్ కాలేజీలో సీటు సంపాదించుకున్నాడు.

నిజానికి మహా తెలివి గలవాడు. క్లాసులో ఎప్పుడూ ఫస్టే. మెడికల్ కాలేజీలో కూడా ఎప్పుడూ డిస్టింక్షనే వాడికి. చదువు పూర్తి కాగానే ఏదో తాలూకా హెడ్ క్వార్టరులో ప్రాక్టీసు పెట్టాడు. ముందు చిన్న అద్దె గదిలో ప్రారంభమయిన వాడి ప్రాక్టీసు రెండు సంవత్సరాల్లో బ్రహ్మాండంగా పికప్ అయి— ఇప్పుడు ఇరవై మంచాలున్న నర్సింగ్ హోం నడుపుతున్నాడు. నాకు యంబీబియస్.లో సీటు దొరకడానికి కాస్త ఆలస్యం అయింది. బీయస్సీ రెండో ఏడు చేస్తుండగా దొరికింది. తకీమని జాయినయ్యాను. సరే రెండు సంవత్సరాలు దండయాత్రలు కొట్టినా మొత్తానికి అయిందనిపించాను. కాని తరువాత యం. యస్.లో సీటు దొరికింది. ఈసారి మాత్రం చాలా కష్టపడి మొదటి ప్రయత్నంలోనే పాసయ్యాను. గవర్నమెంటు హాస్పిటల్‌లో సర్జనుగా ఉద్యోగం దొరికింది.

రంగారావు సిటీకి వచ్చినప్పుడల్లా పనిగట్టుకొని నన్ను కలుసుకునిగాని తిరిగి పోడు. మా స్నేహం అలాంటిది. ఇవాళ నాకు నైట్ డ్యూటీ. ఇంటికెళితే మాఆవిడ చెప్పిందట నేరుగా డ్యూటీ రూమ్ కొచ్చేశాడు రంగారావు.



పోస్టల్ కోచింగ్ ద్వారా
ఉత్తీర్ణులు కండి

1979లో VIII క్లాసు ఉత్తీర్ణులైన వారు 1981 ఇంటరుకు అర్హులు. 1975లో యస్.యస్.సి. ఉత్తీర్ణులైనవారు లేదా 1977లో ఇంటర్ ఉత్తీర్ణులైనవారు 1980 బి.ఏ./బి.కాం.కు అర్హులు (ఆలస్యపు రుసుంతో)

బి.ఇడి./ఎం.ఏ. ఫైనలుకు గ్రాడ్యుయేట్లందరు అర్హులు. ప్రాస్పెక్టసు కోసం రు 5/- ఎం.ఓ. చేయండి

ఉషా ఈవెనింగ్ కాలేజ్
(Regd)
1-7-378, బకారం రోడ్,
ముషీరాబాద్, హైదరాబాద్-48
హెచ్.ఓ: టి.నగర్, మద్రాసు-17





సంతానము, సుఖ ప్రసవము, గర్భాశయ వ్యాధులు, సెక్సు అంతరంగిక సమస్యలు, మొటిమలు, సమస్త చర్మ వ్యాధులకు ఉత్తమ అనుభవ శాస్త్రీయ పరిశోధిత చికిత్స పోస్టు ద్వారా కూడా చికిత్స ఉన్నది

డాక్టర్ యస్. సరోజినీదేవి (సెక్సు స్పెషలిష్టు) డాక్టర్ వి. మధుమోహనరాజు (సెక్సు స్పెషలిస్టు)

సరోజ నర్సింగ్ హోమ్

H O: శ్రీనివాసమహల్, నెహ్రూ బొమ్మ ఎదుట, విజయవాడ-1 బ్రాంచి: జిన్నాటవరు, శీలంవారివీధి, గుంటూరు-1.



ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనా సరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Address
GAUTAM CHIKITSALAYA (S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)


"ముప్పై ఏళ్ళు దాటిన ఆడమనిషి నీ దగ్గరకు వచ్చిందనుకో వైట్ డిశ్చార్జి అవుతుందని- అంతే. గర్భ సంచికి పుండు పడింది. సంచి తీసెయ్యాలి అనాలి." అన్నాడు రంగారావు.

నేను బెదిరినట్టుగా మొహం పెట్టాను.

"ఏమిటట్లా చూస్తావు? నీకు హిస్టిరెక్టమి ఆపరేషన్ చేయరాకుంటే నువ్వు డాక్టరేకాదు.... కాకపోతే నీకు సహాయంగా ఉంకో డాక్టర్ను పక్కవూరినుంచి పిలిపించుకుని వాడికో వంద ఇప్పించి ఆపరేషన్ చేసిపారెయ్యాలి...." అన్నాడు రంగారావు తాపీగా.

"అంటే అవసరం ఉన్నా లేకున్నా.."

"చేసి పారెయ్యాలి అవసరం ఉన్నా లేకున్నా. నువ్వు చెయ్యవనుకో.... ఇంకో డాక్టరు చేసి పేరూ, డబ్బూ సంపాయించుకుంటాడు."

నాక్కొంచెం అసహ్య మనిపించింది. కాని రంగారావు చెబుతున్న తీరు చూస్తే రైటే అనిపించింది.

రంగరావు సిగరెట్టు దమ్ములాగి వదిలాడు.

"ఒక పేషంటు దగ్గుతూ వచ్చాడనుకో ఛాతీ యక్స్‌రే ఒకటి తీయించు. అది నార్మలే ఉందనుకో. నీ దగ్గర ఎవరైనా టీబీ పేషంటుది ఒక పాత ఎక్స్‌రే ఉంటే అది చూపించి "బాబూ నీకు టీబీ ఉంది. ఓ నెల్లాళ్ళపాటు మందులూ సూదులూతీసుకోవాలి." అని భయపెట్టు. చచ్చినట్టు వింటాడు. ఏ బీ.కాంప్లెక్సుఇంజెక్షన్లో నెలరోజులుఇవ్వు. దగ్గుకుతూడా మందివ్వులే. నెలరోజుల తరువాత మళ్ళీ ఒక ఎక్స్‌రే తీయించు. అది బాగానే ఉంటుందిగదా. అప్పుడు "అబ్బాయ్ నీ జబ్బు తగ్గిపోయింది. చూశావా నా మందుల తడాఖా" అను. నీ కాళ్ళు పట్టుకుంటాడు. నీది చాలా మంచి చెయ్యంటాడు. నువ్వెంతడిగితే అంతిస్తాడు."

నాకు మాట పెగల్లేదు.

రంగారావు చెప్పుకు పోతున్నాడు.

"బ్రదర్, ఇది బిజినెస్ ప్రపంచం. మనం మడిగట్టుకూర్చుంటేలాభంలేదు.. ఎంత వీలుంటే అంత లాగాలి.

"నానర్సింగ్‌హోమ్‌లో ఎవడైనా జాయినయ్యాడనుకో. అవసరం ఉన్నాలేకున్నా గ్లూకోజ్ ఎక్కిస్తాను. అదేమిటో మన ప్రజలకు - గ్లూకోజ్ ఎక్కించాడంటే వాడు గొప్ప డాక్టరు. అలా ఇరవై నాలుగు గంటలూ చుక్కలు చుక్కలుగా గ్లూకోజ్ నరంలోకి ఎక్కుతుంటే పేషెంటుకు తృప్తి.... వాడి చుట్టాలకు తృప్తి.. నీకూ తృప్తి. ఇహ ఇవ్వకుంటే ఏం బాగుంటుంది చెప్పు.

"ప్రసూతి కేసులుంటాయనుకో. పుష్కలం నీకు. అటు తల్లిదండ్రులు, మొగుడు; ఇటు అత్తామామలు ఒకటే చిందులు తొక్కుతుంటారు. ఏవిటి అమ్మాయికి నొప్పులు వొస్తున్నాయి కాని ఇంకా కాన్పు కావడం లేదు. పిల్ల బేజారై పోతుందని. నువ్వు కాస్త గాంభీర్యం చూపాలి. ఆలస్యం అయిన కొద్ది వాళ్ళకు కంగారు ఎక్కువవుతుంది. నువ్వు ఏపిసియాటమీ చేస్తావు - అవసరంలేకున్నా - పాప దాదాపు బయటకు వచ్చే సమయానికి నువ్వుఫోర్ సెప్స్ వేసి బయటకు లాగెయ్యాలి. నువ్వుతియ్యకున్నా అదే వచ్చేదే. కాని అక్కడేవుంది కిటుకు. 'కాన్పు కష్టమైంది. ఏవో పరికరాలు పెట్టి పిల్లను బయటకు లాగబట్టి సరిపోయిందిగాని....' అని నువ్వు అనవచ్చు. కుట్లు పడ్డాయిగా. పేషెంటు డెఫినెట్‌గా వారంరోజులపాటు నీ హాస్పిటల్లోనే వుంటుంది. మరి మామూలు ప్రసూతి ఫీజే కాకుండా కష్టమైన కాన్పుకు నీవు ఫోర్‌సెప్స్ వేసినందుకు ఫీజు. కుట్లు పడినందుకు ఫీజు. విప్పినందుకు ఫీజు. గది అద్దె ఎట్ సెట్రా. ఎట్‌సెట్రా."

నేను గొంతు పెకిలించుకొని. "అయితే అందరూ యిట్లానే చేస్తున్నారా?" అన్నాను.

"అందరూ చెయ్యడం లేదులే. కాని చాలామంది చేస్తున్నారు. ఏం డబ్బుచేదా? కీర్తి యిష్టంలేదా?"

నాకు ఒక విధమైన వుత్సాహంవేసింది. 'అబ్బ ఎంత మజాగా వుంది'అలా సంపాదించడం!

"ఇకపోతే ఎన్ని యెక్కువ మందులు రాస్తే అంత మంచిది. నీకు ఎన్ని యెక్కువ కంపెనీ మందులు తెలిస్తే అంత గొప్ప. అసలు కెమికల్ ఒకటే. బీకాంప్లెక్సు వుందనుకో. ఒక యింజెక్షను ఒక టానిక్కు ఒక క్యాప్సూలు. ఇలా వేరువేరు కంపెనీలవి ఒకేసారి యివ్వొచ్చు. గుప్పించేసెయ్. కొందరికి అవసరం లేకున్నా కాల్షియం యింజెక్షన్లు యివ్వాలి. తెలుసుగా నరానికి కాల్షియం గ్లూకోజ్ యిస్తే ఎలా వుంటుందో. వొళ్ళంతా నోట్లో, ముక్కుల్లో, చెవుల్లో యింకా అన్ని రంధ్రాల్లో వెచ్చని ఆవిరి. అలా యింజెక్షన్ నెమ్మదిగా యిస్తూ "ఎక్కిందా? వేడి వొస్తుందా?" అని అడుగుతూ వుండాలి. పేషంట్ దంగై పోతాడు.

"ఎంత దుండుకుదుండువున్నవాణ్ణయినా

అలా కింది కనురెప్ప లాగిచూసి "ప్చ్. రక్తంలేదోయ్" అనాలి. ఐరన్ కాప్స్యూల్స్ యింజెక్షన్స్ రాసివ్వాలి."

రంగారావు అలా చెప్పుకునిపోతూ వుండేవాడే నాకు కేసువచ్చిందని కాల్ రాకపోతే.

టైమ్ చూసుకుని "మరి నేనొస్తా(నా" అని లేచాడు.

నేనూలేచి "మళ్ళీ ఎప్పుడు దర్శనం?" అన్నాను.

వాడు నవ్వి "మళ్ళీ ఏదైనా కేసు యిక్కడికి పట్టుకొచ్చి ఎడ్మిట్ చేయించినప్పుడు" అనిచేయి కలిపి వెళ్ళిపోయాడు.

నేను రంగారావు చెప్పిన విషయాలు నెమరువేసుకుంటూ పేషెంటు దగ్గరికి వెళ్ళాను.

ఇరవై ఏళ్ళ కుర్రాడు. ఏదో దగ్గర పల్లె అట.

"ఏమిటీ బాధ?"

"కడుపులో నొప్పి సార్." బాధగా అన్నాడు.

"ఎప్పణ్ణుంచి ?"

"పొద్దుటినుంచి సార్."

పేషెంట్ తాలూకు మనుషులుకాబోలు. ప్రక్కనే ఆత్రుతగా నిలబడి వున్నారు.

పరీక్ష చేశాను. ఏమీ ఖచ్చితంగా బోధపడలేదు. ఇంటెస్టైనల్ కోలిడాక్ కావొచ్చు. సీరియస్ విషయంకాదు. మందులతో తగ్గిపోతుంది.

పేషెంట్ తండ్రిలా గున్నాడు. ఒక్కడుగు ముందుకు వేసి ఆత్రంగా "పొద్దటసంది నొప్పి తోటి తడీపాయిస్తున్నడు సారూ. జరసేపుంటది. జరసేపు పోతది. ఇగ వశమయితలేదని బస్సులేసొక్చిన్నం" అన్నాడు.

నేను అతనివైపు చూశాను. చాలా అవసరమయిన స్థితి. మీరేదిక్కు అన్నటున్నాడు. రంగారావు జ్ఞాపకం వచ్చాడు. అవును. మనం చేసుకోగలిగింది చేసుకోవాలి. ఒక చక్కటి ఆలోచన తట్టింది. అట్లా తట్టినందుకు నన్ను నేనే మెచ్చుకున్నాను.

ఒక్కనిముషం ఆలోచించినట్టు చేశాను. వాళ్ళల్లో కంగారు యెక్కువైంది.


"ఎపెండిసైటిస్....ఆపరేషన్ చెయ్యాలి లేకుంటే...." తాపీగా అన్నాను.

"ఆప్రేషనా?" భయంగా అన్నాడు.

మళ్ళీ ఆలోచిస్తున్నట్టు "ఊఁ!" అన్నాను నిర్లక్ష్యంగా. నాకు తెలుసు అది వాళ్ళ మనసుల్లో ఎంత అలజడి సృష్టిస్తుందో.

కేర్‌లెస్‌గా వున్నట్టు నటిస్తూ కేర్






పుల్‌గా పల్స్. బీపీ చూశాను. నెమ్మదిగా కేసు టికట్ మీద రాశాను.

ఈ లోపుగా వాళ్ళల్లో వాళ్ళు చర్చించుకున్నారు. "ఆప్రేషన్ గాక మందుల్తోటి తగ్గదా?" అని అడిగారు.

"తగ్గదు" అని ఖచ్చితంగా చెప్పాను.

"ఇంకా ఆలస్యం చేస్తే ప్రాణానికే డేంజరు" అని చెప్పి నా రూమ్‌కు వెళ్ళిపోయాను.

నా నిర్లక్ష్య ధోరణి వారికి గంగ వెర్రులెత్తించింది. రెండు మూడుసార్లు నా గది దగ్గరకు వచ్చి గుమ్మం దగ్గర తచ్చాడారు.

"అసలు ఇంత ఆలస్యంగా తెస్తే ఎలా? నేనీకేసు తీసుకోను" అని చిర్రుబుర్రులాడాను.

భయపడి దూరంగా పోయారు. మళ్ళీ వచ్చారు.

"అసలు ఇంతమంది ఎందుకు పేషెంట్ వెంబడి?" అని విసుక్కుని "చౌకీదార్ వీళ్ళందర్నీ ఎందుకు రానిచ్చావు?" అని తల అటుతిప్పి చౌకీదారు అక్కడ లేకున్నా ఊరికే అరిచాను.

వాళ్ళు బెంబేలెత్తిపోయారు. సరే ఆపరేషన్ చేయించుకుంటాడుగాని ఈయనేంటి ఇట్లా మాట్లాడతాడు అని బాధపడ్డారు. అటువంటి సమయంలోనే వార్డు బాయ్ వాళ్ళను పక్కకు తీసికెళ్ళాడు. గుసగుస లయ్యాయి. పదిహేను నిముషాల తరువాత అన్నీ సెటిలయ్యాయి. తృప్తిగా నా నిండు జేబును చూసుకున్నాను.

తరువాత వార్డులోకి నడిచి చాలా హడావిడి చేశాను. పేషెంట్ నరానికి గ్లూకోజ్ డ్రిప్ తగిలింపచేశాను. నర్సు రెండు ఇంజెక్షన్లిచ్చింది. ఎనిస్తటిస్టు తయారయ్యాడు. పదిహేను నిముషాల్లో పేషెంట్‌ను ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్ళారు. అతని మనుషులు థియేటర్ గుమ్మందగ్గర గుండెలు గుప్పెట్లో పెట్టుకొని కళ్ళల్లో ప్రాణాలుంచుకొని నిలబడ్డారు.

ఆపరేషన్ చేసేప్పుడు పొట్టలో చూశాను. నా డయాగ్నసిస్ కరెక్టే. అంతా నార్మల్‌గానే ఉంది. పిచ్చి ఎపెండిక్స్. సీకం వెనుక ముడుచుకొని పడుకొనిఉంది. సరే కోసి తీసేశాను.

థియేటర్ బయటకు రాగానే పేషెంటు తండ్రి గాభరాగా అన్నాడు "ఎట్లున్నది సారూ?"

నేనతని భుజం తడుతూ భరోసాగా "భయంలేదయ్యా. ఆపరేషన్ బాగా అయింది. మీవాడు మంచిగానే ఉన్నాడు" అన్నాను.

ఆతను వొంగి నా కాళ్లు ముట్టుకున్నాడు పక్క-నేఉన్న ఇంకొకాయన అప్పటిదాకా గంభీరంగానేఉన్నా కాస్త చలించిపోయి రెండు చేతులెత్తి నమస్కరించి "డాక్టర్ సాబ్ మావోడికి ప్రాణం పోసిన్రుసార్" అన్నాడు వొణుకుతున్న గొంతుతో.

నేను వచ్చేశాను.

* * *

మర్నాడు పని కాస్త తొందరగా ముగించుకుని ఇంటికొస్తున్నాను కార్లో. మనసు మేఘాల మీద తేలిపోతోంది. నిండైన పర్సు పాంటు జేబులోంచి తొడకు రాసుకుంటూంది.

మూడు ఫర్లాంగులు వచ్చానో లేదో కారు బుర్ బుర్ అనిఅరిచి ఆగిపోయింది. ఎంతచేసినా కదలదు. దిగి బాయ్‌నెట్ లేపి చూశాను. అన్నీ ఎక్కడివక్కడేఉన్నాయి.

డిఫెక్టు ఎక్కడో అర్థంకాలేదు. లాభం లేదనుకుని చుట్టూ చూస్తే దగ్గరలో ఒక మెకానిక్ షాప్ కనిపించింది. వెళ్ళి మెకానిక్‌ను పిలుచుకొచ్చాను. ఇంజన్‌లో తల దూర్చి ఏవేవో పరీక్షలు చేశాడు. కాసేపు స్టీరింగు దగ్గర కూర్చొని స్టార్ట్ చేశాడు. కాలేదు.

కిందికి దిగి "లాభంలేదు సార్" అన్నాడు ఉర్దూలో. "ఏమైందీ?" అన్నాను. పదివేలు పోసి కొన్నాను రెండు నెలల క్రితమే సెకండు హాండుది, అదేదో ఫిల్టరో, కండెన్సరో ఏదో పాడయిందట. ఇంకా ఎక్కడో కనెక్షన్లు పోయాయట. రెండ్రోజులకు బాగవుతుంది. కారు షెడ్డులో వొదిలి పొమ్మన్నాడు. బిల్లుమోపెడయ్యేట్టుంది.

"ఇప్పుడు బాగ్గాదా? అన్నాను.

కాదన్నాడు. మీ యిష్టం వుంటేనే. నమ్మకం వుంటేనేచేయించుకొమ్మన్నాడు. తప్పలేదు. ఇద్దరం కలిసి కారును షెడ్డు దాకా నెట్టాము.

తరువాత నేను ఆటోలో ఇంటికి బయలుదేరాను. మనసులో చికాకుపుట్టింది. అప్పుడు నాకనిపించింది.

ఒక భూస్వామి ఒక పేదరైతును ఎక్స్‌ప్లాయిట్ చేస్తే అది తెలిసిపోతుంది. అలాగే ఒక పారిశ్రామికవేత్త కార్మికుణ్ణి ఎక్స్‌ప్లాయిట్ చేస్తే అది బహిర్గతమవుతుంది. కాని ఒక సామాన్యమానవుడుఅవసరం కొద్దీ ఒక టెక్నికల్ పర్సన్ దగ్గరకు పోయినప్పుడు అతను దోపిడీ చేయబడితే అది చాలా మెత్తగా వుంటుంది— తడిగుడ్డతో కోసినట్టు. దాన్ని గుర్తించడం చాలా కష్టం!

HIGH STANDARED BOOKS
Choice of Millions
టైలరింగ్ & కట్టింగ్ గైడు రూ.30/-
రేడియో అండ్ ట్రాన్సిస్టర్ గైడు 35/.
300 కుటీర పరిశ్రమల గైడు30/-
సెక్స్ అట్లాస (యు.ఎస్.ఏ ప్రచురణ)-
15/పడక గదిలో 68 రంగుల ఫోటోలు
15/-పురుషుడు స్త్రీని వశపరచుకునే-
విధానం15/- కామ సూత్రాలు —
(వాత్స్యాయన)15/- కోక శాస్త్రం —
(112 బొమ్మలతో)15/-144 రహస్య-
కెమెరా ఫోటో అల్బమ్ 30/-
POSTAGE Rs. 4/-Extra
RAJKAMAL PRAKASHAN
(AJW) Aligarh-35